క్లుప్తంగా

కార్మికులకు రెయిన్‌కోట్స్ ఇవ్వాలి

మంచిర్యాలటౌన్: మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గత రెండేళ్లుగా యూనిఫాంలు, రెయిన్‌కోట్‌లు, చెప్పులు ఇవ్వడం లేదని, వాటిని ఇచ్చేలా చూడాలని మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో కమిషనర్ శివాజీకి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ మాట్లాడుతూ కార్మికులకు గతంలో ఇచ్చిన దుస్తులు కూడా కొంత మందికే వచ్చాయని, అందరికీ వచ్చేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గోగర్ల ఆశయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శ్యాంకుమార్, వాసాల కుమారస్వామి, ఉప్పులేటి రామస్వామి, ఆత్మకూరి తిరుపతి పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

శ్రీరాంపూర్: నిరుద్యోగ యువతీ యువకులకు హైదరాబాదులోని కుషాయిగూడ లోని ఈఎస్ఎస్‌సీఐలో అందిస్తున్న ఉచిత ఎలక్ట్రీకల్స్, ఎలక్ట్రానిక్స్‌లో శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని శ్రీరాంపూర్ డీజీఎం (పర్సనల్) అరవిందరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రిఫ్రిజిరేటర్, ఎయిర్ కండిషనర్, వాషింగ్ మిషన్, టీవీ, మైక్రోవేవ్ ఓవెన్, వాటర్ ప్యూరిఫైయర్ రిపేర్‌కు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పదో తరగతి కనీస విద్యార్హత అన్నారు. వివరాలకు శ్రీరాంపూర్ వీటీసీలో సంప్రదించాల్సిందిగా పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికే ఎమ్మార్పీఎస్ ఉద్యమం

పాతమంచిర్యాల: దేశంలోని పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమం చేస్తుందని జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని చార్వాక భవన్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో సుదీర్ఘకాలం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ దండోరా ఉద్యమం నిర్వహించి, వర్గీకరణ సాధించామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి లింగంపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'అక్రమ కేసు ఎత్తివేయాలి'



నిరసన తెలుపుతున్న టీయూడబ్ల్యూజే నాయకులు

పాతమంచిర్యాల: జనం సాక్షి సంపాదకుడు రెహమాన్‌పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు డేగ సత్యం, ప్రధాన కార్యదర్శి పింగళి సంపత్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. జోగులాంబ జిల్లా రాజోలు మండలం పెద్ద ధన్వాడ వద్ద ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. ఇరువర్గాల మధ్య జరిగిన ఘటనలో ఎలాంటి సంబంధం లేని జనం సాక్షి పత్రిక సంపాదకులు రెహమాన్‌పై కేసు పెట్టారని, వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు కాచం సతీష్, కౌటి వంశీకృష్ణ, రాజు, రాజేశ్, శ్రీనివాస్, తిరుపతి, ఉదయ్‌కుమార్, దేవరాజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోస్టర్ ప్రకారమే ఎస్టీలకు పదోన్నతులు

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలో ఎస్టీ ఉద్యోగులకు రోస్టర్ ప్రకారమే పదోన్నతులు జరుగుతున్నాయని ఎస్టీ చీఫ్ లైసన్ ఆఫీసర్ ఫర్ ఎస్టీ కార్పొరేట్, జనరల్ మేనేజర్ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం ఏరియాలో సందర్శించి ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో రికార్డులు పరిశీలించారు. ఏరియా జీఎం దేవేందర్‌తో పాటు అధికారులు లైసన్ ఆఫీసర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా లైసన్ ఆఫీసర్ బాబు, అధికారులు భాస్కర్‌రావు, నాగేశ్వరరావు, పంతులు, సత్యబోస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృషితోనే పాఠశాలల అభివృద్ధి

మంచిర్యాలటౌన్: ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు కృషితోనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం పాత మంచిర్యాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తూముల నరేశ్ మాట్లాడుతూ డీఎంఎఫ్‌టీ నిధులు రూ. 40 లక్షలు, అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా రూ. 7 లక్షలు, రూ. 10 లక్షలతో పాతమంచిర్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొలిశెట్టి కిషన్, సింగిల్ విండో డైరెక్టర్ తూముల వెంకటేశ్, రామగిరి రాజు, అసరి మల్లేశ్, కాయితి నరేశ్ పాల్గొన్నారు.

ఊరూరా బడిబాట

- ర్యాలీలు నిర్వహించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు



దండేపల్లి: ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

దండేపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ర్యాలీలు, గ్రామ సభలు, ఇంటింటి ప్రచారం చేపట్టారు. మండలంలోని జైతుగూడ, కుంటలగూడ కట్ట గ్రామాల్లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో జిల్లా గిరిజన సహాయ సంక్షేమాధికారి పురుషోత్తం, స్పోర్ట్స్ అధికారి జీవరత్నం, ఎస్సార్పీ రఘునాథం పాల్గొన్నారు.

భీమిని: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని జిల్లా విద్యాధికారి యాదయ్య అన్నారు. శుక్రవారం భీమిని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మాట్లాడారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో కృష్ణమూర్తి, హెచ్‌ఎం వెంకటస్వామి, ఎస్‌వో చౌదరి, ఎస్సై విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వేమనపల్లి: మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన బడిబాట గ్రామసభ కార్యక్రమంలో ఎంఈవో శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. పిల్లలను అంగన్‌వాడీ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యాంచంద్, అంగన్‌వాడీ టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: మండలంలోని పొన్నారం గ్రామంలో ఎంఈవో దత్తుమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట నిర్వహించారు. బడీడు పిల్లలను బడికి పంపించాలని తలిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరీశ్, లింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్నారం: మండలంలోని అన్ని గ్రామాల్లో బడిబాట నిర్వహించారు. గ్రామసభ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లోని వసతులు, ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, తదితర విషయాలను ప్రజలకు వివరించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, ర్యాలీ నిర్వహించారు.



మందమర్రిరూరల్: అవగాహన కల్పిస్తున్న ఎంఈవో



భీమిని: మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

జైపూర్: బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈవో గోపాల్‌రావు అన్నారు. జైపూర్ మండలంలో పలు గ్రామాల్లో బడిబాట నిర్వహించారు. గ్రామాల్లో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని ప్రచారం చేశారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం సబ్బెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. బడికి దూరంగా ఉన్న పిల్లలను, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, హాజీపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



జైపూర్: వేలాలలో..



జన్నారం: ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



మంచిర్యాలరూరల్(హాజీపూర్): మాట్లాడుతున్న ఎంఈవో తిరుపతిరెడ్డి

క్రీడల్లో రాణించాలి

తాండూర్: గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మాదారం టౌన్‌షిప్‌లో లాల్ బహదూర్ స్టేడియంలో మాదారం ఎంసీసీ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి ఉపాధ్యక్షుడు బయ్య మొగిళి, కొత్తపల్లి మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్, సింగిల్ విండో మాజీ చైర్మన్ సూరం దామోదర్‌రెడ్డి, పుట్ట శ్రీనివాస్, కృష్ణ, బానేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పోడు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి

జైపూర్: పోడు రైతులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సేవలాలాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర తిరుపతి, జిల్లా అధ్యక్షుడు గుగులోతు మల్లేశ్‌నాయక్ డిమాండ్ చేశారు. భీమారం మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అటవీహక్కు పత్రాలు కలిగిన గిరిజన రైతులకు బ్యాంకు రుణం ఇవ్వాలన్నారు. అనంతరం సేవలాల్ సేన జిల్లా ముఖ్య సలహాదారుడిగా ధరావత్ రాజునాయక్, సేవలాల్ సేన భీమారం మండల మహిళా అధ్యక్షురాలుగా ఇస్లావత్ యుమునాబాయిని ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు దేవేందర్, మోతిలాల్, తేజవత్ హరిలాల్, తదితరులు పాల్గొన్నారు.

రేపు కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మంచిర్యాల కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు లయన్స్ క్లబ్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

మంచిర్యాలరూరల్(హాజీపూర్): భూ సమస్యల పరిష్కరం కోసం రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల ఆర్డీవో గూడూరు శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ముల్కల్ల, కొండపల్లి గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో ముల్కల్లలో 39, కొండపల్లిలో ఒక దరఖాస్తు స్వీకరించారు. గతంలో ధరణి వలన పరిష్కారం కాని దరఖాస్తులు భూ భారతితో సాధ్యం అవుతాయన్నారు. ఈ చట్టంలో అప్పీళ్ల వ్యవస్థ కూడా ఉందని, సమస్యల పరిష్కారానికి మంచి అవకాశమన్నారు. తహసీల్దార్ శ్రీనివాసరావు దేశ్‌పాండు, నాయబ్ తహసీల్దార్ అతీశ్, గిర్దావర్లు మంగ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో శ్రీనివాసరావు

ఆటోస్టాండ్ కబ్జా కాకుండా చూడాలి

బెల్లంపల్లి: బెల్లంపల్లిలో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసుకున్న ఆటో స్టాండ్ కబ్జా కాకుండా చూడాలని ఆటో జేఏసీ జిల్లా అధ్యక్షుడు రామ్‌కుమార్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆటో డ్రైవర్లు, ఓనర్లు ఆందోళన చేపట్టారు. బెల్లంపల్లిలో 2 వేల వరకు ఆటోలు ఉన్నాయని వీటిపై ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. పార్కింగ్ కోసం సింగరేణి అధికారులు కాంటా చౌరస్తా, కూరగాయల మార్కెట్ ఏరియాలో ఉదార స్వభావంతో ఖాళీ స్థలాలను కేటాయించారన్నారు. ఆ స్థలాల్లో ఆటోలను పార్కింగ్ చేస్తుండగా ఇటీవల కొందరు అన్నదానం పేరుతో ఏకంగా అన్యాక్రాంతం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. పార్కింగ్ స్థలాలను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఆటో డ్రైవర్లు, ఓనర్లు

ప్రమాద రహిత సంస్థనే లక్ష్యం

శ్రీరాంపూర్: ప్రమాద రహిత సంస్థగా సింగరేణి తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయాలని శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ అన్నారు. ఆర్కే 7 గనిపై శుక్రవారం ఫ్యాటల్ ఫ్రీ జూన్, 2025 ప్రత్యేక భద్రత అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతీ ఉద్యోగి, అధికారి రక్షణతో పని చేసినప్పుడే సంస్థ అభివృద్ధి చెందుతుందన్నారు. రక్షణ పరికరాలను ధరిస్తూ పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, ఏరియా రక్షణ అధికారి విజయకుమార్, గని మేనేజర్ తిరుపతి, రక్షణ అధికారి సంతోష్ రావు, సంక్షేమ అధికారి సంతన్, పిట్ కార్యదర్శి సారయ్య పాల్గొన్నారు.



కార్మికులతో మాట్లాడుతున్న జీఎం శ్రీనివాస్

సంక్షిప్త వార్తలు

పాఠ్యపుస్తకాల పంపిణీ

తాండూర్: మండలంలోని బారెపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాసాడి శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను అన్ని వసతులు కలిగిన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు.

పండ్లు పంపిణీ

చెన్నూర్: చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్, సరోజన దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

తాండూర్: గిరిజనులు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యలను పరిష్కరించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చిత్రపటానికి గ్రామస్తులు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. మండలంలోని రేచిని గ్రామపంచాయతీ పరిధిలో గల బల్హాన్‌పూర్ గ్రామానికి ఎమ్మెల్యే బీటి రోడ్డు మంజూరు చేయడం పట్ల గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. నాయకులు సంతోష్ రమేశ్, శ్రీకాంత్, నగేష్, వెంకటేశ్‌గౌడ్, అశోక్, పోశం, కృష్ణ, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

జైపూర్: జైపూర్ మండలంలోని ముదిగుంట గ్రామ శివారులో అటవీ అభివృద్ధి సంస్థకు చెందిన నీలగిరి ప్లాంటేషన్‌లో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. కందకాలు తవ్వుతున్న కూలీలకు అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ శ్రావణి, మేనేజర్ సురేశ్‌కుమార్ మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.

ఆత్మ కమిటీ చైర్మన్‌గా హన్మంతు

నెన్నెల: భీమిని డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్‌గా కన్నెపల్లి మండలం నాయకునిపేట గ్రామానికి చెందిన ఒడ్డేటి హన్మంతును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భీమిని ఏడీఏ సురేఖ అధ్యక్షతన శుక్రవారం నెన్నెల రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో హన్మంతును నెన్నెల, భీమిని, కన్నెపల్లి, వేమనపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, వ్యవసాయ, పశువైద్యాధికారులు సన్మానించారు.

సన్మానం

జన్నారం: మండలం దేవునిగూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి సరిత బదిలీపై వెళ్లడంతో శుక్రవారం గ్రామ పంచాయతీలో ఆమెను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ గుర్రం శిరిషరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల పేర్లు బహిర్గతం చేయాలి

బెల్లంపల్లి: ఇందిరమ్మ లబ్ధిదారుల పేర్లను బహిర్గతం చేసి, నోటీసు బోర్డుపై అంటించి పారదర్శకతను చాటుకోవాలని సీపీఐ రాష్ట్రసమితి సభ్యురాలు బి.పూర్ణిమ, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడేపు.రాజమౌళి డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపాలిటీలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ ప్రతినిధి వర్గం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు.

విశ్రాంత ఉద్యోగులకు మందులు ఇవ్వాలి

మంచిర్యాలటౌన్: జిల్లాలోని సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు బీపీ, షుగర్ మందులను ఏరియా ఆసుపత్రితో పాటు, డిస్పెన్సరీలలో అందుబాటులో ఉంచాలని జిల్లా కేంద్రంలో శుక్రవారం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో మందులను ఇవ్వక పోవడంతో, బయటి మెడికల్ షాపుల్లో వందల రూపాయలను ఖర్చు చేసి కొనుగోలు చేసి, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, పి. రాంరెడ్డి, అడిచర్ల రాజేశం, చారి, పర్వతాల యాదవ్, రామస్వామి పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

జన్నారం: జన్నారం మండలం కవ్వాల్ గ్రామం జక్కుల లక్ష్మికి చెందిన గేదె శుక్రవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. మేత కోసం వెళ్లిన గేదె కొత్తపేట గ్రామం ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. గేదె విలువ రూ. 80 వేలు ఉంటుందన్నారు. అధికారులు పరిహారం అందేలా చూడాలని కోరారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత

తాండూర్: మండలంలోని మాదారం, మాదారం-3 ఇంక్‌లైన్ గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి తౌఫిక్, సింగిల్ విండో మాజీ చైర్మన్ సూరం దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్, పుట్ట శ్రీనివాస్, కృష్ణపల్లి లక్ష్మణ్, అంజి, బానేష్, తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజల సహకారం మరువలేనిది

జన్నారం: మండలానికి చెందిన అన్నివర్గాల ప్రజలు సహకరించారని ఎస్సై రాజవర్ధన్ అన్నారు. శుక్రవారం బదిలీపై వెళ్లిన ఎస్సైని జన్నారం ప్రెస్‌క్లబ్‌లో సన్మానించారు. అలాగే బాధ్యతలు స్వీకరించిన ఎస్సై అనూష కూడా సన్మానించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పని చేసే పాత్రికేయులు సమాజ శ్రేయస్సు కోసం పని చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చిలువేరు నర్సయ్య, సభ్యులు మల్లేశం, కాంతయ్య, రమేశ్, శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకట్ పాల్గొన్నారు.

బీపీ, షుగర్ అదుపులో ఉంచుకోవాలి

మంచిర్యాలటౌన్: ముప్పై ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ బీపీ, షుగర్ అదుపులో ఉంచుకోవాలని డాక్టర్ శివప్రతాప్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ క్షయ, మధుమేహం, రక్తపోటు, హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధుల నిర్ధారణ పరీక్షలతో పాటు సమగ్ర ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, డాక్టర్ నిహారిక, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, సీహెచ్‌వో రామమూర్తి, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు

జాతీయ ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక

జన్నారం: కేంద్ర ప్రభుత్వం అందించే జాతీయ ఉపకార వేతనాల (ఎన్ఎంఎంఎస్) ఎంపికలో జన్నారం మండలం బాదంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లాలో మొదటిస్థానంలో నిలిచింది. పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు ఎంఈవో విజయ్‌కుమార్, హెచ్‌ఎం ప్రభాకర్‌లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంవత్సరానికి రూ. 12 వేల చొప్పున నాలుగేళ్ల విద్య ఖర్చుల నిమిత్తం వస్తాయన్నారు. కలమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 7 గురు విద్యార్థులు జాతీయ ఉపకార వేతనాలు పొందేందుకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం కట్ట రాజమౌళి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

అనారోగ్యంతో పంచాయతీ కార్యదర్శి మృతి



కృష్ణమూర్తి (ఫైల్)

జైపూర్: భీమారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న తుంగపిండి కృష్ణమూర్తి(59) అనారోగ్యంతో హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లుగా కుటుంబసభ్యులు తెలిపారు. చెన్నూర్ పట్టణానికి చెందిన కృష్ణమూర్తి భీమారం పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నాడు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ.. మంచిర్యాల ఆస్పత్రిలో చేరగా అక్కడి వైద్యులు గుండె సంబంధిత ఆపరేషన్ కోసం హైదరాబాద్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ.. గురువారం రాత్రి మృతి చెందినట్లుగా పేర్కొన్నారు. మృతుడికి భార్య సువర్ణ, ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

పంచాయతీ కార్యదర్శికి నివాళి

కోటపల్లి: భీమారం పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-1 కార్యదర్శి కృష్ణమూర్తి ఆకస్మిక మృతి చెందడంతో కోటపల్లి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల కార్యదర్శులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీవో అక్తర్, ఏపీవో వెంకటేశ్వర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

జన్నారం: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ చేసినట్లు ఎస్సై గొల్లపెల్లి అనూష తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తుండడంతో సీజ్ చేశామన్నారు. ట్రాక్టర్ కిష్టాపూర్ గ్రామం గుంపుల శ్రీనివాస్‌దిగా గుర్తించామన్నారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



సీజ్ చేసిన ట్రాక్టర్

ఆపరేషన్ సిందూర్‌తో సైనిక శక్తి చాటాం

వేమనపల్లి: ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి భారత సైనిక శక్తి గొప్పతనం తెలిసిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాపర్తి వెంకటేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్ అధ్యక్షతన నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షుడిగా ముల్కల సత్యనారాయణ, రమేశ్‌గౌడ్, పోశన్న, కావ్యశ్రీ,, ప్రధాన కార్యదర్శులుగా వెంకటేశ్, చరణ్‌రాజ్, కార్యదర్శులుగా కొత్తూరి పోశం, మానేపల్లి మాదవి, కొయిల స్వప్న, సంతోష్, కోశాధికారిగా కొండ రాజన్న, కార్యవర్గ సభ్యులుగా కొప్పుల మధునయ్య, రాములు, రాజన్న, రాహుల్, సమ్మయ్యలను ఎన్నుకున్నారు.



జెండా ఎగురవేస్తున్న నాయకులు